# తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

Recognised by the Govt. of A.P. Vide G.O. 15 Edn., Dt. 13.01.1988, Permanent Member of A.P.S.C.S.J. Staff Council Vide G.O. Ms.No. 287 GAD Dt. 09.07.1997

(AFFILIATED TO SCHOOL TEACHERS' FEDERATION OF INDIA)

Chennupati Bhavan,Gaganmahal Road No.7, Domalguda, Hyd.-29;Ph .No: 27677242 Fax No: 27650366. email: utftelangana2014@gmail.com

అధ్యక్షులు : ఎ.నర్సిరెడ్డి,ప్ర.ఉ. 9490300678

ప్రధానకార్యదర్శి : చావ రవి,స్కూ.అ. 9490300571


ప్రచురణార్థము

Date: 14-09-2016

## ప్రముఖ సాహితీవేత్త రుక్మిణిమృతి

**- TSUTF సంతాపం**

అభ్యుదయ రచయిత, వ్యంగ్య చిత్రకారుడు, కార్టూనిస్టు రుక్మిణి బుధవారం తెల్లవారు ఝామున హైదరాబాద్‌లో అనారోగ్యంతో మరణించారు.

రుక్మిణి అనే కలంపేరుతో రచనలు చేసే తవ్వ రామిరెడ్డి (68) బహుముఖ ప్రజ్ఞాశాలి. వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఉపాధ్యాయునిగా పనిచేశారు. గార్ల మండల విద్యాధికారిగా ఉద్యోగ విరమణ పొందారు. అనేక నాటకాలు, నృత్యరూపకాలు, కథలు రచించారు.

ఆయన రచించి, స్వీయ దర్శకత్వంలో ప్రదర్శించిన "పంజరంలో చిలుక" నాటకం రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వేలాది ప్రదర్శనలు ఇచ్చారు. సమకాలీన అంశాలపై పదునైన కార్టూన్లు చిత్రించారు.

యుటిఎఫ్, జెవివి తదితర సంఘాల పత్రికలు, ప్రజాశక్తి, నవ తెలంగాణ, 10 టివి ఇంకా వివిధ దిన, వార పత్రికలలో వివిధ శీర్షికల ద్వారా ఆయన పాఠకులకు సుపరిచితుడు.

విద్యార్థి దశనుండి అభ్యుదయ భావాలు కలిగిన రామిరెడ్డి జీవితాంతం వాటికే కట్టుబడి వున్నారు. ఎందరో యువకులను చేరదీసి శిక్షణ నిచ్చి చిత్రకారులుగా, నాటక రచయితలుగా, సాహితీవేత్తలుగా తీర్చిదిద్దారు. వరంగల్ జిల్లా డోర్నకల్ ఆయన స్వస్థలం. ప్రస్తుతం మహబూబాబాద్‌లో స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. రుక్మిణి రామిరెడ్డి మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.నర్సిరెడ్డి, చావ రవి, ఎస్‌టిఎఫ్ఐ ఉపాధ్యక్షులు ఎన్.నారాయణ తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. రామిరెడ్డి కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

ఎ.నర్సిరెడ్డి
అధ్యక్షులు

చావ రవి
ప్రధాన కార్యదర్శి